మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 24.8.2024

హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4

సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 80 || వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD


www.ntnews.com /ntdailyonline


## మగ జాతి అంతమవుతుందా?!

క్రమంగా కనుమరుగు అవుతున్న 'వై' క్రోమోజోమ్స్

900 జన్యువుల నుంచి 55కు పడిపోయిన వైనం

› ||



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# అక్రమాస్.. ఎవరికి హర్షం?

## సాంఘిక సంక్షేమ గురుకుల బదిలీలల వెనుక కాంగ్రెస్ నేత



వచ్చే ఏడాది 'ఎమ్మెల్సీ' కోసం ఇప్పటినుంచే పావులు

అక్రమాలకు సహకరించిన ఓ యూనియన్ నాయకుడు

గురుకులాల్లో 'నమస్తే తెలంగాణ' కథనం దుమారం

అవకతవకలపై ఆరా తీస్తున్న ముఖ్యమంత్రి ఆఫీస్

మరో పాత్రధారి డాటా ఎంట్రీ ఆపరేటర్ అదృశ్యం

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీలో వెలుగు చూస్తున్న అక్రమాల వెనుక ఉన్నది ఎమ్మెల్సీ ఆశావహులేనని తెలిసింది. తమ రాజకీయ భవిష్యత్తు కోసం గురుకుల ఉపాధ్యాయులను ఆగం పట్టించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

› 10

"ఏ సొసైటీలోనూ లేనివిధంగా సోషల్ వెల్ఫేర్ సొసైటీలోనే బదిలీలు ఇంత గందరగోళంగా ఉండడానికి కాంగ్రెస్ పార్టీలోని కీలక నేతతోపాటు మరో యూనియన్ నేత కారణమన్న చర్చ జరుగుతున్నది.

డీఎల్ బదిలీలు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పోస్టుల ప్రమోషన్లలో జరిగిన అవకతవకలపై 'సీఎం శాఖలోనే పదోన్నతుల అక్రాస్' పేరిట 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన ప్రత్యేక కథనం దుమారం రేపుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం గుట్టుగా విచారణను చేపట్టడం గమనార్హం.



ఢిల్లీలో కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో సమావేశమైన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు

# బాబు ఎత్తుకు రేవంత్ చిత్తు!

తెలంగాణకు రూ.2500 కోట్ల నష్టం

రాష్ట్రానికి వచ్చే నిధులు ఏపీకి మళ్లింపు

రాష్ట్ర ఖజానా నుంచి జమచేసిన కేంద్రం

రేవంత్ మౌనంపై అధికారుల విస్మయం

హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ): తెలంగాణపై ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి తన బ్రాండ్ రాజకీయాలు ప్రయోగించారు. ఫలితంగా తెలంగాణ ఖజానాకు భారీ కన్నం పడింది. బాబు తనదైన శైలిలో ఢిల్లీలో చక్రం తిప్పడంతో తెలంగాణకు ఏకంగా రూ.2,500 కోట్ల నష్టం వాటిల్లింది. సమైక్య రాష్ట్రంలో విదేశీ బ్యాంకుల నుంచి తెచ్చిన అప్పుల్లో తెలంగాణ వాటా కూడా ఏపీ కట్టిందంటూ బాబు కేంద్రాన్ని నమ్మించారు. దీంతో రాష్ట్రానికి రావాల్సిన నిధుల నుంచి కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా రూ.2,500 కోట్లను ఏపీకి మళ్లించడం గమనార్హం. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రివర్గం ఎవరూ › 8వ పేజీలో

## 1,779 కోట్ల రుణమివ్వండి

- రాష్ట్రంలో 93 లక్షల గృహాలకు ఫైబర్ కనెక్షన్ మా లక్ష్యం
- జాతీయ క్రీడల నిర్వహణకు మాకు అవకాశమివ్వండి
- కేంద్ర మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతి › 8

# సర్కారు దవాఖానలో కుర్చీలోనే కాన్పు

అర్ధరాత్రి వేళ.. నల్లగొండ దవాఖానలో ఘటన

మొదట దేవరకొండ వెళ్తే డ్యూటీకి రాని డాక్టర్

అక్కడినుంచి అంబులెన్స్‌లో జిల్లా దవాఖానకు..

పురిటి నొప్పులు వస్తున్నా వైద్యుల కాలయాపన

దేవరకొండ డాక్టర్, స్టాఫ్ నర్సుల సస్పెన్షన్

నల్లగొండ సిబ్బందికి షోకాజ్ నోటీసులు › 10



నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో కుర్చీలో కూర్చోబెట్టి మహిళకు ప్రసవం చేసిన వైద్యసిబ్బంది



# వైద్య రంగంలోకి వరల్డ్‌బ్యాంక్!

**రాజనర్సింహతో బ్యాంకు ప్రతినిధుల భేటీ**

**సూపర్ స్పెషాలిటీకి నిధులు కోరిన మంత్రి**

హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు అడుగులు పడుతున్నాయి. మొదట వైద్యారోగ్య రంగంలోకి ఆ సంస్థ ప్రవేశించనున్నది. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం సచివాలయంలో ప్రపంచబ్యాంకు ప్రతినిధులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో వైద్య రంగాన్ని బలోపేతం చేయడానికి నిధులు సమకూర్చాలంటూ వైద్యారోగ్యశాఖ నుంచి ప్రతిపాదనలు అందజేశారు. రాష్ట్రంలోని సూపర్ స్పెషాలిటీ దవాఖానల్లో మెరుగైన వైద్య సదుపాయాలను కల్పించడానికి, అత్యాధునిక › 8వ పేజీలో

# కర్ణాటక పుట్టలో హైదరాబాద్ పాములు



187 కోట్ల 'వాల్మీకి' స్కామ్‌లో తెలంగాణకు 45 కోట్లు

భాగ్య నగరానికి చెందిన 9 కంపెనీల ఖాతాలకు సొమ్ము

ఈ సొమ్ముతోనే ఎన్నికల్లో మద్యం, వాహనాల కొనుగోలు?

140 ఏండ్ల చరిత్ర మాది అని చెప్పుకొనే ఆ జాతీయ పార్టీ ఇప్పుడు అస్థిత్వం కోసం పాకులాడుతున్నది. ఆ సమయంలోనే లోక్‌సభ ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల ఖర్చుల కోసం అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల పెద్దలను ఆ అధిష్ఠానం సంప్రదించింది. గిరిజనాభివృద్ధి కోసం కేటాయించిన రూ. 187 కోట్ల నిధులను దారి మళ్లించాలనుకొన్నారు. వ్యతిరేకించిన ఓ ఉద్యోగిని తప్పించి పార్టీ నేతలు, అధికారులు కావాల్సిన పని చేసుకుపోయారు. దీన్ని జీర్ణించుకోలేని ఆ ఉద్యోగి ఆత్మహత్య చేసుకొన్నాడు. పోతూపోతూ లేఖ రూపంలో స్కామ్ గుట్టును రట్టు చేశాడు. అదే కర్ణాటక రాజకీయాలను కుదిపేస్తున్న 'వాల్మీకి కార్పొరేషన్' స్కామ్! దారిమళ్లిన రూ.187 కోట్లలో రూ.45 కోట్లు హైదరాబాద్‌కు చేరాయి. మరి, ఆ డబ్బు ఎవరికి దక్కింది?? › II

### హైదరాబాద్‌లో ఏ ఫర్మ్ ఖాతాలోకి ఎంత?

సిట్ నివేదిక ప్రకారం

- సిస్టమ్ అండ్ సర్వీస్ కంపెనీ: 4.55 కోట్లు,
- రామ్ ఎంటర్‌ప్రైజెస్: 5.07 కోట్లు,
- స్కిల్‌మ్యాప్ ట్రైనింగ్ : 4.84 కోట్లు
- స్వాప్ డిజైన్: 5.15 కోట్లు,
- జీఎన్ ఇండస్ట్రీస్: రూ. 4.42 కోట్లు
- నోవెల్ సెక్యూరిటీ: రూ. 4.56 కోట్లు,
- సుజల్ ఎంటర్‌ప్రైజెస్‌కు రూ. 5.63 కోట్లు
- గ్రాబ్ ఏ గ్రబ్‌కు రూ. 5.88 కోట్లు
- వీ6 బిజినెస్ : రూ. 4.50 కోట్లు

## రాహుల్.. మాట్లాడవేం!

**'ముడా' స్కామ్‌పై నోరు మెదపని కాంగ్రెస్ అగ్రనేత**

**అసహనంతో సిద్ధరామయ్య.. తేల్చుకోవడానికి ఢిల్లీకి!**

› II

## ఆఫీస్ దాటితే అడిగేదే లేదు

పని గంటల తర్వాత యజమానులను ఉద్యోగులు పట్టించుకోవాల్సిన పని లేదు

ఫోన్లు, సందేశాలను తిరస్కరించే హక్కు

ఆస్ట్రేలియాలో 26 నుంచి రైట్ టు డిస్‌కనెక్ట్ యాక్ట్

› II



## గోల్డ్ బాండ్లకు గుడ్‌బై!

అమ్మకాల్ని ఆపేసే దిశగా కేంద్రం యోచన

అధిక బంగారం ధరలతో చెల్లింపులు భారం

మదుపరులకు లాభాలున్నా.. ఖజానాకు నష్టాలు › 11

అందుకే ఎస్‌జీబీలకు స్వస్తి అంటున్న సర్కారీ వర్గాలు





